జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

## నిజామాబాద్

శుక్రవారం 18 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03



## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

నిజామాబాద్, అక్టోబర్ 17 : ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షత వహించగా, నగర మేయర్ నీతూకిరణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని కొనసాగించారు.



## మాదకద్రవ్యాల నిరోధానికి ..

# పకడ్బందీ చర్యలు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

నిజామాబాద్, అక్టోబర్ 17 : గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన గురువారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు



వివరాలు 2లో..

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులను

# గెలిపించండి

### ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్.




ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :

పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో విద్యావంతులను ఎన్నుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్క విద్యావంతుడు దోహద పడాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలామందికి ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన లేదని వారికోసమే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. తాను స్వతంత్రంగానే పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే

వివరాలు 2లో..

### నిజామాబాద్ లో పోలీస్ సంస్మరణ

## వారోత్సవాలు ప్రారంభం

### పోలీస్ కమీషనర్ వెల్లడి

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

నిజామాబాద్ పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వాహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని నిజామాబాద్ జిల్లా పోలీస్



## పోలీస్ శాఖ ఆద్వర్యంలో

# మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

వివరాలు 2లో..



## డిగ్రీ, పీజీ కళాశాలల
# బంద్ విరమణ

**నేటి నుంచి తెరుచుకోనున్న కళాశాలలు**

**ఆర్థికమంత్రి హామీ మేరకు యజమాన్యాల నిర్ణయం**



**ప్రజాజ్యోతి , నిజామాబాద్ బ్యూరో :**
డిగ్రీ, పీజీ కళాశాలల్లో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ తో చేపట్టిన నిరవధిక బంద్ ను విరమించినట్లు తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజి మేనేజ్ మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అంబోజి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరి వెంకటేశంలు ఇచ్చిన హామీ మేరకు బంద్ ను విరమిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం జారీ చేసిన టోకెన్స్ మొత్తంను వారం రోజుల్లో విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వంతో రాష్ట్ర నాయకత్వం జరిపిన చర్చల్లో ప్రిన్సిపాల్ సెక్రటరి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు బంద్ ను విరమించి రేపటి నుంచి కళాశాలలను పున:ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించడానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, తెలంగాణ యూనివర్సిటీ పరిపాలన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులను గెలిపించండి.

**ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్.**




**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో విద్యావంతులను ఎన్నుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్క విద్యావంతుడు దోహద పడాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలామందికి ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన లేదని వారికోసమే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. తాను స్వతంత్రంగానే పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగ యువతకు అండగా నిలిచి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని ఆయన హామీ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఎన్ రోల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును విద్యావంతులు ఉపయోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనస్థీయ డాక్టర్ గా ప్రజలకు సేవ చేస్తున్నానని ఆయన వెల్లడించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి నిస్వార్ధంగా సేవలు అందించడం జరిగిందన్నారు. వైద్యరంగంలో గత 15 సంవత్సరాలుగా సేవలు గత రెండు మాసాలుగా ఉమ్మడి నాలుగు జిల్లాలలో ఐదు లక్షల ఎన్రోల్మెంట్ లక్ష్యంగా జిల్లాల పర్యటన చేపట్టినట్లు ఇందులో భాగంగానే గురువారం నిజామాబాద్ జిల్లాకు రావడం జరిగిందన్నారు.ఇదే స్ఫూర్తితో రాజకీయంగా ఎమ్మెల్సీ గా అవకాశము కల్పిస్తే ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.సమావేశంలో డాక్టర్ జంగోళ్ళ నరేష్, నిఖిల్, శేఖర్ ,సురేష్,వినీత్, టీ జి ఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి
# పకడ్బందీ చర్యలు

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
**నిజామాబాద్, అక్టోబర్ 17 :** గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన గురువారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన వైజాగ్, పాడేరు, అరకు తదితర ఏరియాల నుండి నిజామాబాద్ మీదుగా గంజాయిని అడపాదడపా మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేస్తున్నందున గట్టి నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి విక్రేతలను, దానిని వినియోగించే వారిని గుర్తించి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. అదేవిధంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలను వెలికితీయాలని, ఈ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తూ విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వీటికి అలవాటుపడకుండా ఉండేందుకు వీలుగా కళాశాలల్లో క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటుపడిన వారిని ఆ వ్యసనం మానుకునేలా డీ-అడిక్షన్ సెంటర్లలో చేర్పించాలని అన్నారు. కాగా, గడిచిన 2023 సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో ఈ ఏడాది గంజాయి కేసులు కొంతవరకు తగ్గాయని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ వివరించారు. ఎక్సయిజ్ శాఖతో సమన్వయం పెంపొందించుకుని మత్తు పదార్థాలు రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే దిశగా పోలీస్ శాఖ తరపున కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఆర్టీసీ ఆర్.ఎం జానీరెడ్డి, డీఐఈఓ రవికుమార్, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి







**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
**నిజామాబాద్, అక్టోబర్ 17** : ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షత వహించగా, నగర మేయర్ నీతూకిరణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని కులమతాలకు చెందిన సంప్రదాయాలు, పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గుణాలను విడనాడి, సద్గుణాలను అలవర్చుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేకానేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రమేష్, నర్సయ్య, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వాల్మీకి సంఘం అధ్యక్షుడు నరేష్, బీ.సీ సంఘాల నాయకులు బుస్సా ఆంజనేయులు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే పై ఫిర్యాదు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డిపై ఆర్మూర్, నందిపేట్ బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆయా పోలీస్ స్టేషన్లలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన విషయంపై ఎమ్మెల్యే హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆర్మూర్ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పూజా నరేందర్, అల్లూరి గంగాధర్, గుంజాల పృథ్వీరాజ్, నందిపేట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మచ్చర్ల సాగర్, రాజన్న, బాల గంగాధర్, సురేందర్ ఉన్నారు.

# పోలీస్ శాఖ ఆద్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
జిల్లా కేంద్రంలోని పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఆదేశాల మేరకు అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావు, అదనపు డి.సి.పి ( లా అండ్ ఆర్డర్ ) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్ ఆధ్వర్యంలో "మహార్షి వాల్మీకి జయంతి " కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి ఫోటోకు పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం అదనపు పోలీస్ కమీషనర్లు మాట్లాడుతూ శ్రీమ ద్రామాయణ మహాకావ్య సృష్టికర్త మహర్షి వాల్మీకి అనియు, ఒక సామాన్య వ్యక్తిగా అడవిలో పెరిగి, సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణం గ్రంధాన్ని మనకు అందించిన మహానీయుడు వాల్మీకి ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందని, ఆదర్శవంత మైన జీవితం గడపడంతో పాటు సమాజ శ్రేయస్సుకు అవసరమైన జీవన సూత్రాలను రామాయణం ద్వారా వాల్మీకి బోధించారని తెలియజేశారు. ఈ జయంతి సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, రిజర్వుఇన్స్ పెక్టర్స్, పోలీస్ కార్యాలయం సిబ్బంది,




సి.సి. ఆర్.బి సిబ్బంది, సి.ఎస్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది హాజరయ్యారు.

## సైన్స్ సెమినార్ లో ప్రతిభ చూపిన విజయసాయి విద్యార్థిని



**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్ 17 :-** బోధన్ పట్టణంలోని డిప్యూటీ డీ ఈ ఓ కార్యాలయంలో గురువారం మండల స్థాయి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ పొటెన్షియల్ అండ్ కన్సర్న్ అనే అంశంపై విద్యార్థిని,విద్యార్థులకు సైన్స్ సెమినార్ పోటీలు నిర్వహించినట్లు ఎం ఈ ఓ నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో విజయసాయి హై స్కూల్ కు చెందిన బుష్రా బుతూల్ అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించిందని అన్నారు.ప్రథమ స్థానం సాధించడంతో విద్యార్థిని జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైనట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి ఎం ఈ ఓ నాగయ్య,ఉపాద్యాయులు అభినందించారు.

## బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవేళ్ల మహేందర్ ను బిజెవైఎం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం హైదరాబాదులోని బిజెపి పార్టీ కార్యాలయంలో సెవెళ్ల మహేందర్ కు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, బిజెపి యువజన నాయకుడు సుంకరి రాజశేఖర్ శాలువాతో సత్కరించారు.

## రోడ్లపై కూరగాయలు విక్రయాలు చేస్తే చర్యలు

### మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** తమకు కేటాయించిన దుకాణాల్లోనే కూరగాయల విక్రయాలు జరపాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి సూచించారు. గురువారం నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణాల ముందు రోడ్లపై కూరగాయల విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కూరగాయల వాహనాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గంజ్ ప్రాంగణం పరిశు భ్రంగా ఉంచాలని యూనియన్ నాయకులను కోరారు. ఆయన వెంట ఏఎంసీ డైరెక్టర్లు మల్లేశ్, నరేందర్ తదితరులున్నారు.

## ధర్పల్లిలో 9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండల కేంద్ర శివారులో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం గ్రామంలో పేకాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్తావరంపై పోలీసులు దాడి చేశారు. వారి వద్ద నుంచి 9 సెల్ ఫోన్లు, రూ. 12,040, ఆరు బైక్లను స్వాధీనం చేసుకుని, వారిని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మానవత్వం ఇంకా మిగిలే ఉంది అందుకు నిదర్శనం సాటాపూర్ గ్రామస్తులు.

### ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత.




**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 18(ప్రజాజ్యోతి)** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామనికి చెందిన పత్రి సురేష్ ఇటీవల ప్రమాదశతవత్తూ బైక్ పై నుండి పడి తీవ్ర గాయాలపాలై మోచెయ్యి ఎముక విరిగింది దిని చికిత్స నిమిత్తం గ్రామస్తులు ఆర్థిక సాయం చేశారు. ఇందులో మాజీ సర్పంచ్ ఏకార్ పాషా ఐదు వెయ్యిల రూపాయలు , అబ్బాగోని గంగాధర్ గౌడ్, ఐదు వేల ఒక్క వంద రూపాయలు,బైండ్లా నగేష్ ఐదు వేల రూపాయలు, రామన్న రెండు వెయ్యాల రూపాయలు, పిట్ల మధు వేయ్యి రూపాయలు, కుర్మా రాజు వెయ్యి రూపాయలు, సంతోష్ వెయ్యి రూపాయలు అలీం వెయ్యి రూపాయలు మొత్తం కలిపి ఇరవై ఒక్క వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం ఇచ్చి సురేష్ తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## ఐద్వా నూతన కమిటీ ఎన్నిక





**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
ఐద్వా 4 వ మహాసభల సందర్భంగా నూతన జిల్లా కమిటీని 13 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలుగా అనిత, ప్రధాన కార్యదర్శి సుజాత ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలకు దాడులకు వ్యతిరేకంగా నిరంతరం ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, అలాగే విద్యా వైద్యం స్థానిక సమస్యలు అలాగే సంక్రాంతి ముగ్గుల పోటీలు దసరా బతుకమ్మ సంబరాల్లో ఇలా ప్రతి ఒక్క కార్యక్రమాలు చేస్తూ మహిళలకు సమస్యలపై అవగాహన కల్పించేందుకు సదస్సులో సెమినార్లు నిర్వహిస్తూ ఐద్వా . కాలంలో కూడా మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ స్థానికంగా నగరంలో జిల్లాలో ఉద్యమాలు పెంచుతూ క్యాడర్ ని పెంచే విధంగా చైతన్యపరిచే విధంగా కృషి చేస్తామన్నారు. నూతన జిల్లా కమిటీ సభ్యులుకటారి లావణ్య, రజియా, వనజ, హసీనా, సాయమ్మ, విజయలక్ష్మి, మాధవి,కళ, సంతోషిలను ఎన్నుకున్నట్టు తెలిపారు.

## నిజామాబాద్ లో పోలీస్ సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**నిజామాబాద్ పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వాహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని నిజామాబాద్ జిల్లా పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగనే వార్ తెలిపారు.వారి త్యాగలను గుర్తు చేసుకోవడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మెరకు ఈ నెల 21 వ తేదీ నుండి 31 తేది వరకు పదిరోజుల పాటు నిజామాబాద్ కమీషనరేటులోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజినల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో అమరవీరుల దినోత్సం, క్యాండిల్ ర్యాలీలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలు, ఉచిత రక్తదాన శిబిరం కార్యక్రమం, జాతీయ ఐక్యతదినోత్సవం, పోలీస్ కళా బృందం, పోలీస్ బ్యాండ్ ద్వారా జనరద్దీ గల ప్రాంతాలలో కార్యక్రమాల నిర్వహాణ , అన్ని థియేటర్స్ యందు స్లైడ్స్ ద్వారా ప్రచారం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సీపీ వెల్లడించారు.

## విలీన సభ పోస్టర్ల ఆవిష్కరణ.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):**



ఐ.ఎఫ్.టీ.యు ను టీ.యు.సీ.ఐ లో విలీనం చేస్తూ ఈనెల 20న హైదరాబాదులో జరిగే విలీన సభ ప్రచార పోస్టర్లను. రెంజల్ మండల కేంద్రంలో బోర్గం గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్వతి రాజేశ్వర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ముఖ్యంగా మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందన్నారు. దేశ సంపదను, కార్మికుల జీవితాలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతుందన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణం అవసరమన్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 14 రాష్ట్రాల్లో కార్మికుల పక్షాన పోరాడుతున్న టి.యు.సి.ఐ లో ఐ.ఎఫ్.టి.యు ను విలీనం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో దేశంలో కార్మికుల హక్కుల కోసం కనీస వేతనాల అమలుకోసం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల రద్దు కోసం మరింత విప్లవ స్ఫూర్తితో పోరాడుతామన్నారు. ఇప్పటికే దేశ రాజధా ని ఢిల్లీలో రెండు కార్మిక సంఘాల విలీనం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఈనెల 20న హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టి నడిపి నాగన్న. వద్దన్నా షేక్ నసీర్ సిద్ధ పోశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంద్రాపూర్ లో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు జింజోట్ కిరణ్, బోత్ కిషన్ లు మాట్లాడుతూ...వాల్మీకి జయంతి ఉత్సవాలను గత 12 సంవత్సరాలుగా వాల్మీకి సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని,వాల్మీకి రామాయణ గ్రంథాన్ని రచించారని అలాంటి వాల్మీకి మహర్షి తమ వాల్మీకి కులంలో తము జన్మించడం తమకు గర్వకారణం అని, హిందూ సమాజ నిర్మాణంలో వాల్మీకి ప్రధాన పాత్ర పోషించాలని, హిందూ ధర్మ పరిరక్షణ,ధర్మస్థాపన లో వాల్మీకి సమాజం ముందుంటుందని అన్నారు. వాల్మీకి జయంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలోబూత్ అంగుర్ సింగ్,బోత్ విజేందర్ సింగ్ బోత్ పవన్, బోత్ జోగిందర్, జేబీర్ కాగడ,నితిన్ సింగ్ డుల్గాజ్ రామ్ లాహెూట్, విజయ్ సింగ్, బోత్ రమన్ బోత్ అజయ్ బేద్ పాల్గొన్నారు.